కార్యకర్త చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కార్యకర్త కుటుంబానికి పట్నం పరామర్శ

మద్దూర్(కోస్గి) సెప్టెంబర్ 23 : మండల కేంద్రంలోని చంద్రవంచ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త, ఉద్యమకారుడు పాకాల ప్రభాకర్ వారం రోజు కింద మృతి చెందాడు. సోమవారం కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి గ్రామానికి వెళ్లి మృతుడు ప్రభాకర్ చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ శాసం రామకృష్ణ, కౌన్సిలర్ జనార్దన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సాయిలు, దౌల్తా బాచ్ మాజీ జెడ్పీటీసీ కోట్ల మైపాల్, నాయకులు నిరంజన్‌రెడ్డి, బాకరం అరుణ్, చెన్నకే శవులు ఉన్నారు.

పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

మూసాపేటలో గ్రామ పంచాయతీ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

మూసాపేట, సెప్టెంబర్ 23 : గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందికి సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. మూసాపేట మండల కేంద్రంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆయా గ్రామాల పారిశుధ్య కార్మికులకు ప్రత్యేకంగా వైద్య శిబిరం నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్మికులకు జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందం సభ్యులు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎం కృష్ణయ్య, ఎంపీవో అనురాధతోపాటు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దామరగిద్దలో..

దామరగిద్ద, సెప్టెంబర్ 23 : కానుకుర్తి గ్రామ పంచాయతీ కార్మికులకు దామరగిద్ద పీహెచ్‌లో సోమవారం వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కీర్తి వారికి షుగర్, బీపీ తదితర పరీక్షలు నిర్వహించిన అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ హరిచందన, సూపర్ వైజర్ వెంకటేశ్, ఫార్మసిస్ట్ వెంక టేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, సెప్టెంబర్ 23 : మండలంలోని గ్రామపంచాయతీల్లో పని చేసే కార్మికులకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ ధవాఖాన ఆవరణలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయరాంనాయక్, వైద్యాధికారి రఫీక్, ఎంపీవో భద్రునాయక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దేవీనవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలి

భూత్పూర్‌లో నూతనంగా ఎన్నుకున్న దేవీనవరాత్రి ఉత్సవ కమిటీతో బస్వరాజ్‌గౌడ్

- మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్

భూత్పూర్, సెప్టెంబర్ 23 : అక్టోబర్ 3 నుంచి ప్రారంభం కానున్న దేవీనవరాత్రి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అన్నారు. సోమవారం స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో దేవీనవరాత్రి ఉత్సవ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిటీ గౌరవ అధ్యక్షుడిగా సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, అధ్యక్షుడుగా లిక్కి విజయ్, ఉపాధ్యక్షులుగా వెంక టేశ్ గడ్డం యాద య్య, జైదు శ్రీను, ప్రధాన కార్యదర్శిగా ఎల్లప్ప, కోశాధికారిగా రమాకాంత్‌రావు, సాంస్కృతి కార్యదర్శిగా బోరింగ్ నర్సింహులును నియమించినట్లు మున్సిపాలిటీ చైర్మన్ తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం సమయంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కమిటీ సభ్యులు ఏర్పాట్లను ప్రారంభించాలని ఆయన సూచించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Nellikondi Village కి చెందిన P. Venkatesh S/o P. Ramulu, aged 35 years, Occ: Pvt. Employee, R/o H.No.2-56, Nellikondi Village, Chinna Chinthakunta Mandal, Mahabubnagar Dist.. **Applicant / Borrower,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:

All that the part and parcel of house plot No.23, total extent 133.33 Sq.yards, (111.47 Sq.Mts), in Sy.No.57/Vu, 56/AA, 57/E, and 56/EE, situated within the limits of Kourampally Village, Singaram Gram Panchayath, NarayanpetDist., **Bounded by: East:** plot no.13, **West:** 20ft road, **North:** plot no.22, **South:** plot No.24.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

కారణం చూపడానికి నోటీసు – సాధారణ ఫారం

గౌరవనీయులైన PRL జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జడ్చర్ల, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం

I.A.No. 228 OF 2024
IN
I.A.No. 499 OF 2023
IN
O.S.No. 91 OF 2021

Between:
శ్రీ మల్లెల నర్సింహ మరియు ఇతరులు
... పిటిషర్లు/పిటిషనర్లు/వాదులు
మరియు

1. మల్లెల శ్రీశైలం మరియు ఇతరులు
... ప్రతివాదులు/ప్రతివాదులు/ప్రతివాదులు

పైన పేర్కొన్న పిటిషర్లు/పిటిషనర్లు/వాదులు ఈ కోర్టుకు మరణించిన మల్లెల అంజయ్య ప్రతివాది నం. 3 (O.S.No. 91/2021) యొక్క చట్టపరమైన వారసులుగా ప్రతిపాదిత పార్టీలు పిటిషన్ దాఖలు చేయబడ్డాయి. దరఖాస్తు చేసుకున్నందున జడ్చర్లలోని గౌరవనీయ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి I.A.No. 228 of 2024 ఉత్తర్వుల ప్రకారం ఈ పేపర్ పబ్లికేషన్ ద్వారా సమాచారం ఇవ్వడం ఏమనగా, మీరు గౌరమ్మ, W/o విజయ భాస్కర్ రెడ్డి, వయస్సు 30 సంవత్సరాలు Occ: హౌస్ హోల్డ్ R/o అప్పారెడ్డిపల్లి గ్రామం, నారాయణపేట మండలం మరియు జిల్లా . పిటిషనర్లు/పిటిషనర్లు/వాదులు దరఖాస్తుకు వ్యతిరేకంగా కారణాన్ని చూపడానికి, లేదీ: 27.09.2024 రోజున ఉ. 10.30 గంటలకు మీరు వ్యక్తిగతంగా లేదా ప్లీడర్ ద్వారా ఈ గౌరవనీయులైన PRL. జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జడ్చర్ల, మహబూబ్‌నగర్ జిల్లా తెలంగాణ రాష్ట్రం, కోర్టుకు వ్యక్తిగతంగా హాజరు కావాలి, లేని పక్షంలో పేర్కొన్న దరఖాస్తు వినబడుతుంది మరియు స్పష్టంగా నిర్ణయించబడుతుంది. కాబట్టి, బహిర్గతం చేయడం ద్వారా ఈ వార్తాపత్రిక ప్రచురణ.

A.R.Chaitanya Sharma, Advocate
R/o. H.No. 8-56/2, Kaverammapet, Village, Jadcherla Mandal, Mahaboobnagar Dist.- 509301. 9440203376

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT MAHABUBNAGAR
I.A.No.375 of 2023
IN
IA No.711/2022
IN
O.S.No.86 of 2019

Between
Bank of Baroda, Mahabubnagar Branch, Rep. by its Branch Manager **... Plaintiff**
And
M/s Lax Info Solutions, rep. by its Proprietor, Sri E. Ramesh Babu **... Defendant**

To
M/s Lax Info Solutions, rep. by its proprietor Sri E. Ramesh Babu, S/o E.Srinivasulu, aged major, business, address H.No. 1-3-160/16/5, Rajendranagar, Mahabubnagar Town and District, R/o H.No.8-5-278, Venkateshwara colony, Mahabubnagar. **(Defendant)**

NOTICE

Take notice of the fact that the plaintiff filed the above suit for recovery of amount against you, in the above case the Hon'ble court directed you the above named defendant to give your appearance before the Hon'ble court on **15-10-2024** at **10-30AM,** Hence you the above named defendant is hereby directed to appear before the court without fail on the said date, otherwise the matter will be decided as exparte against you.

// By order of the Court //

SWADESH, B.A. L.L.B., Advocate
H.No.2-50, Christianpally, Mahabubnagar
Cell No. 9030520436

ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలి

- వచ్చేవారం నుంచి మండల స్థాయిలో 'ప్రజావాణి'
- కలెక్టర్ విజయేందిర బోయి

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 23 : మీ స్థాయిలో పరిష్కారం అయ్యేవాటికి సైతం ప్రజలు జిల్లాస్థాయికి వస్తున్నారంటే మీరు సరిగా పనిచేయ ట్లేదని అర్థమైందని కలెక్టర్ విజయేందిరబోయి మండల స్థాయి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్‌లో ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చేవారం నుంచి ఆయా మండలాల ఎంపీడీవో కార్యాల యాల్లోనే ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ మండల స్థాయిలో చేపట్టాలని, ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలని ఆదేశాలు జారీ చేశారు. మండలస్థాయిలో పరిష్కారం వాటికి మాత్రమే జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. స్థాయి ఏదైనా పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే మాత్రం ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, స్పెషల్ కలెక్టర్ ముకుందరెడ్డి, ఆర్డీవో నవీన్ జిల్లా అధికారులతో కలిసి వినతులు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 83అర్జీలు అందాయి.

ఆపరేషన్ చేసినా కండ్లు కన్పించడం లేదు..

నా బిడ్డ ఈరమోని నందిని 8వ తరగతి చది ఉన్నప్పుడు పరీక్షలప్పుడు కళ్లు కన్పించడం లేదంటూ ఇంటికి వచ్చింది. ఆ తర్వాత కంటి పరీక్షలు, ఆపరేషన్ చేయించినా.. దవాఖానలకు తిరిగి రూ.9లక్షల వరకు ఖర్చు అయ్యాయి. అయినా కంటిచూపు రాలే.. మొదట కుడి కన్ను, ఆ తర్వాత ఎడమ కన్ను పోయాయి. ప్రస్తుతం అంధుల పాఠశాలలో చేర్పించాం. మాకు ఇద్దరు ఆడపిల్లలు, ఒక కొడుకు. మా ఆయన మల్లయ్య కూలికెళ్తేనే కుటుంబం గడుస్తుం ది. నా బిడ్డకు పింఛన్, మాకు ఇందిరమ్మ ఇలు ఇప్పించాలి.

– మల్లమ్మ, పోల్కంపల్లి, మూసాపేట మండలం.

గుట్టమట్టిని అక్రమంగా తరలిస్తున్నారు

ఈర్లపల్లి గ్రామ శివారులోని సర్వే నం.50లో అక్రమంగా గుట్టకు ఉన్న మట్టిని ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్నారు. ఈ విషయంపై స్థానిక తాసీల్దారుకు ఈ నెల 13న ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. రణం గుట్ట నుంచి హిటాచీ, టిప్పర్ల ద్వారా మట్టి వేరే వెంచర్లకు తరలిస్తూ కొందరు డబ్బులు వసూలు చేసుకుంటూ ప్రభుత్వ ఆదా యానికి గండి కొడుతున్నారు. అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్న, సహకరిస్తున్న వారిపై చర్యలు చేప ట్టాలి.

– ఈర్లపల్లి గ్రామస్తులు, జడ్చర్ల మండలం

ప్రభుత్వ భూమిని కాపాడాలి

మహబూబ్‌నగర్ పట్టణంలోని పాలకొండ పరిధిలోని సర్వే నెం. 282లో మున్సిపల్ రైతు బజారు నిర్మాణానికి ఇచ్చిన భూమిలో ఎలాంటి నిర్మాణాలు లేక పోయినా.. నివాసం ఉంటున్నట్లు జీవో నం.59 ద్వారా నిబంధనలు ఉల్లంఘించి కొందరు భూ అక్రమార్కులు చేసిన అక్రమంగా చేసుకున్న క్రమబద్ధీకరణను రద్దు చేయాలి. కొందరు తమ పరపతి ఉపయో గించి సెల్ఫ్ అసెస్ మెంట్‌తో ఇంటి నెంబర్లు పొంది అసైన్డ్‌ల్యాండ్ చట్టాలను సైతం ఉల్లం ఘించారు. ఈ విషయంపై స్పందించి నిజానిజాలు నిర్ధారణ చేసి ప్రభుత్వ భూమిని కాపాడాలి.

– శ్రీనివాస్, మహబూబ్‌నగర్

భూగర్భ జలాల వెలికితీత నియమాలు పాటించాలి

టెలీమానస్ బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 23 : భూగర్భ జలాల వెలికి తీత నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. సోమవారం కలెక్టరే ట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రతి నెల 1న గ్రామ ఆరోగ్య, పారి శుధ్య, పౌష్టికాహార దినోత్సవాన్ని నిర్వహించాలని, కార్యక్రమాలకు గ్రామ స్థాయి సిబ్బంది మొదలు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. మహిళా శక్తి యూనిట్లు, బ్యాంకుల అనుసంధానంతో అమలు చేసే యూనిట్ల గ్రౌండింగ్ పెంచాలని బ్యాంక్ అధికారులను ఆదేశించారు.

టెలీమానస్ బ్రోచర్ల ఆవిష్కరణ

టెలీమానస్ టోల్ ఫ్రీ నం.14416 బ్రోచర్‌ను కలెక్టర్ విజయేందిరబోయి ఆవిష్కరించారు. మానసిక ఒత్తిడిలో ఉన్నా.. పరీక్షలో ఫెయిల్ అయినా.. తాగుడు మానలేక పోతున్నా.. ఇతర మానసిక సమస్యలతో బాధపడుతున్న వారు ఈ టోల్‌ఫ్రీ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, ఆర్డీవో నవీన్, ప్రత్యేక కలెక్టర్ ముకుందారెడ్డి, జిల్లా సమాచార శాఖ ఇన్‌చార్జి సహాయ సంచాలకులు వెంకటేశ్వర్లు, వైద్యారోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

ధన్వాడ విద్యార్థి ప్రతిభ

ధన్వాడ, సెప్టెంబర్ 23 : ఢిల్లీలో సెప్టెంబర్ 17నుంచి మూడు రోజులపాటు నిర్వహించిన ఇన్నో షేషన్ ఇన్ సైన్స్ పర్స్యూట్ ఫర్ ఇన్ స్పైర్ రీ సెర్చ్ జాతీయ వైజ్ఞానిక ప్రదర్శనలో మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న స్వాతి, ఐడ్ టీచర్ శైలజ సహకారంతో రూపొందించిన వరి ఎండబెట్టె సాధనంను ప్రదర్శించినట్లు హెచ్ఎం గాయత్రి తెలిపారు. ఈ సాధనానికి అపూర్వ స్పందన లభించిందని, వీరిని ఉపాధ్యాయులు, విద్యార్థులు సోమవారం అభినందించారు.

మిడ్జిల్ తాసీల్దార్ బదిలీ

మిడ్జిల్, సెప్టెంబర్ 23 : మిడ్జిల్ తాసీల్దార్ రాజునాయక్ బదిలీ అయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బదిలీపై వచ్చిన రాజునాయక్ సంవత్సరంపాటు మండల ప్రజలకు సేవలందించారు. బదిలీలో భాగంగా మూసాపేట మండలానికి బదిలీ అయినట్లు అధికారులు తెలిపారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో

కృష్ణ, సెప్టెంబర్ 23 : మండలంలోని ఖాన్‌దొడ్డి ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని సోమవారం ఎంపీడీవో జానయ్య తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులను పరిశీలించి పౌష్టికాహారం లబ్ధిదారులకు తప్పనిసరిగా అందించాలని సూచించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందించలని తెలిపారు.

విద్యార్థులకు నాణ్యతలేని భోజనం

మాగనూరు, సెప్టెంబర్ 23 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందడం లేదని ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు. సోమవారం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని తెలిపారు. నాణ్యత లేకపోవడంతో ఇంటి నుంచి టిఫిన్ బాక్సులు తెచ్చుకుంటున్నారన్నారు. ఉన్న తాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సాయికుమార్‌గౌడ్, అజయ్, నవీన్ ఉన్నారు.

త్రైత సిద్ధాంతంపై అవగాహన

మాగనూరు, సెప్టెంబర్ 23 : మండలంలోని నేరడగంలో త్రైతసిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథంపై ప్రబోధ సేవాసమితి మక్తల్ కమిటీ అధ్యక్షుడు ఈశ్వరయ్య ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు ఈశ్వరయ్య, కృష్ణయ్య, రాంరెడ్డి, సత్యంగౌడ్, తిరుపతయ్య, నర్సింహా, రజిత, రాధిక తదితరులు పాల్గొన్నారు.

రెండు డీజిల్ ఇంజన్లు జప్తు

బాలానగర్ (రాజా పూల్), సెప్టెంబర్ 23 : కృత్రిమ ఇసుక తయారీకి విని యోగించే రెండు డీజిల్ ఇంజన్లను సోమవారం రాజా పూల్ సమీపంలోని దుందుభీ వాగులో పట్టుకున్నట్లు ఎస్సై రవి తెలిపారు. రాజా పూల్ గ్రామానికి చెందిన బుక్క రాజు, బోయ కుర్మయ్య దుందుభీ వాగులో కృత్రిమ ఇసుకను తయారు చేస్తూ తరలిస్తుంటారని తెలిపారు. సోమవారం మధ్యాహ్నం వాగులో పరిశో ధించి కృత్రిక ఇసుకను తయారు చేసేందుకు వినియో గించే డీజిల్ ఇంజన్లను జప్తు చేసినట్లు ఎస్సై చెప్పారు.

యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి

- ఎంఎస్ఎంఈ డైరెక్టర్ ఏఎస్‌కే శర్మ

మాట్లాడుతున్న ఎంఎస్ఎంఈ డైరెక్టర్ ఏఎస్‌కే శర్మ

నవాబ్‌పేట, సెప్టెంబర్ 23 : యువత స్వయం ఉపాధి కల్పనలో భాగంగా చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పాలని ఎంఎస్ఎంఈ డైరెక్టర్ ఏఎస్‌కే శర్మ పేర్కొన్నారు. మండలంలోని పోమాల గ్రామంలో పాలమూరు రైతు డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీతాఫల్ ప్రాసెసింగ్ నూతన యూనిట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఉన్నత విద్యను అభ్యసించిన యువత నూతన వ్యాపారంలో భాగంగా చిన్న పరిశ్రమలు నెల కొల్పి ఉపాధి పొందాలని సూచించారు. సీతాఫలం అనేక రుగ్మతలకు మందుగా పనిచేస్తుందన్నారు. ఈ యూనిట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా పలువురికి ఉపాధి లభిస్తుందని రైతులు తమ పొలాల్లో సీతా ఫలం చెట్లు పెంచేందుకు ముందుకు వస్తే వారికి హార్టికల్చర్ కింద డ్రిప్ సిస్టం అందిస్తామని వివరించారు. పాలమూరు జిల్లా సీతా ఫలాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. ఈ సందర్భంగానే పోమాలలో సీతా ఫలం యూని ట్‌ను నెల కొల్పిన నరేందర్‌రెడ్డిని, రామ్మోహన్‌రెడ్డిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సైంటిస్ట్ శ్యాంసుందర్‌రెడ్డి, హార్టికల్చర్ జిల్లా అధికారి మహేందర్‌రెడ్డి, రూరల్ డెవల ప్‌మెంట్ జిల్లా అధికారి చిన్నమ్మథామస్, కిసాన్‌సంఘ్ జిల్లా అధ్యక్షుడు రాంరెడ్డి, కార్యదర్శి నరేందర్‌రెడ్డి, రాములు, రామ్మోహన్‌రెడ్డి, రఘునందన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాఖాపూర్‌లో పారిశుధ్య కార్యక్రమం

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ చేస్తున్న టోల్‌ప్లాజా సిబ్బంది

మూసాపేట(అడ్డాకుల), సెప్టెంబర్ 23 : అడ్డాకుల మండలంలోని శాఖాపూర్ గ్రామంలో ఎల్‌అండ్‌టీ టోల్ ప్లాజా ప్రాజెక్టు మేనేజర్ దీపమాదియ ఆధ్వర్యంలో సోమవారం పారిశుధ్య కార్య క్రమం చేపట్టారు. సెప్టెంబర్ 17నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు చేపడుతున్న స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా టోల్‌ప్లాజా ప్రతినిధుల బృందం పరిసరాల శుభ్రం చేశారు. కార్య క్రమంలో ఎల్‌అండ్‌టీ సభ్యులు సంతో ష్‌కుమార్, తేజస్వరూప్, మద్దూరి సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీ సేవా ర్యాలీ

మరికల్, సెప్టెంబర్ 23 : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని పెద్దచింతకుంట గ్రామంలో మహిళలు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అక్టోబర్ 2న స్వచ్ఛత హీ సేవా కార్యక్రమలను నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో కొండన్న తెలిపారు.

కంట్రోల్ రూంను సద్వినియోగం చేసుకోవాలి

నారాయణపేట, సెప్టెంబర్ 23 : పట్టణంలో టీజీఎస్పీడీసీఎల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఈ ప్రభాకర్ అన్నారు. సోమవారం పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో కంట్రోల్ రూంను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం నుంచి పనిచేస్తున్న కంట్రోల్ రూంను ప్రస్తుతం నారాయణపేటలో ప్రారంభించుకోవడం జరి గిందన్నారు. పేట జిల్లాలోని విద్యుత్ విని యోగదారులు విద్యుత్ అంతరాయాలు, లోఓల్టోజీ సమస్యలు, ట్రాన్ ఫార్మర్ మరమ్మతులు, ఇతర సమస్యలన్నీ కంట్రోల్ రూం నెంబర్ 8985447537కు ఫోన్ చేసి సమస్యను తెలపాలన్నారు. కార్యక్రమంలో డీఈ ఆపరేషన్ నర్సింహారావు, డీఈ నందకిశోర్, డీఈ ఎం అండ్‌పీ శ్రీనివాస్, ఏడీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

29న విద్యా సదస్సు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, సెప్టెంబర్ 23 : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్రాస్‌గార్డెన్ పంక్షన్‌హాల్‌లో ఈ నెల 29న విద్యా సదస్సు నిర్వహిస్తున్న డీటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆదిత్య, వెంక ట్‌ేశ్వర్లు తెలిపారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం మెట్టుగడ్డ వద్ద ఉన్న బీసీ స్టడీ సర్కిల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అనంతరం మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహం వద్ద విద్యా సదస్సుకు సంబం ధించిన కరపత్రాలు, బ్రోచర్లు ఆవిష్కరించారు. ఈ సదస్సుకు అఖిల భారత విద్యాహక్కు వేదిక అధ్యక్షుడు ప్రొఫెసర్ హరగోపాల్, డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సోమయ్య, లింగారెడ్డి, పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి, రాష్ట్ర జిల్లా డీటీఎఫ్ బాధ్యులు, ప్రజా, ఉపా ధ్యాయ సంఘాల ప్రతిని ధులు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్య తెలుసుకుంటున్న ట్రైనీ కలెక్టర్ గరిమనరుల

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 23 : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ట్రైనీ కలెక్టర్ గరిమనరుల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు అర్జీలు సమర్పిస్తూ తమ సమస్యలు విన్నివించారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని ట్రైనీ కలెక్టర్ సూచించారు. మొత్తం 34 అర్జీలు వచ్చినట్లు కలెక్టరేట్ ఏవో జయసుధ తెలిపారు. ప్రజావాణిలో జిల్లా పంచాయతీ అధికారి కృష్ణతోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చట్ట ప్రకారం పరిశీలించాలి

నారాయణపేట, సెప్టెంబర్ 23 : ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను చట్టప్రకారం పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఎస్పీ యోగేశ్ గౌతం తెలిపారు. సోమవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో మొత్తం తొమ్మిది ఫిర్యాదులు వచ్చాయి. బాధితులతో నేరుగా ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసు కొని బాధితులకు న్యాయం చేయాలని సంబం ధిత సీఐలు, ఎస్సైలను ఆదేశించారు.

అభంగాపూర్‌లో వైద్యశిబిరం

నారాయణపేటరూరల్, సెప్టెంబర్ 23 : మండలంలోని అభంగా పూల్ గ్రామంలో సోమవారం కోటకొండ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో మొత్తం 82 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా 17మందికి డెంగ్యూ, మలేరియా రక్త పరీక్షలు నిర్వహించి మరో 17మందికి రక్త నమూనాలను మహబూబ్‌నగర్ టీహబ్‌కు పంపినట్లు వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి రాఘవేదర్‌రెడ్డి, పీహెచ్‌సీ వైద్యురాలు చందన, శృతి, సూపర్ వైజర్ శంకర్, బుగ్గేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను రక్షించుకుందాం

నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న వెంకట్రామిరెడ్డి

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 23 : బీజేపీ ప్రభుత్వం ఆమోదించిన నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా పోరాటం చేసి కార్మిక చట్టాలను రక్షించుకుందామని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకట్రా మిర